నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 25 | పేజీలు: 5 | వెల: రూ.4/- | శనివారం 13 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం)

కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా పడింది. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభను నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో సభను వాయిదా వేస్తున్నట్లు టీపీసీసీ ప్రకటించింది. ఈ సభను తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా హాజరు కావాల్సి ఉంది.

# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

## మోదీ, ధన్‌ఖడ్, చంద్రబాబు హాజరు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం)

భారత నూతన ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో శుక్రవారం ఉదయం ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాతోపాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. మాజీ ఉప రాష్ట్రపతులు జగ్‌దీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు. అయిదే జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది. సీపీ రాధాకృష్ణన్‌ను ఎన్డీఏ కూటమి రంగంలోకి దింపగా, ప్రతిపక్ష ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పోటీ చేశారు. ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో సీపీ రాధాకృష్ణన్ తన ప్రత్యర్థిపై 152 ఓట్ల భారీ మెజారిటీతో ..మిగతా 2లో

## రాష్ట్రపతి భవన్‌లో జగదీప్ ధన్‌ఖడ్

రాజీనామా తరవాత తొలిసారి దర్శనం.. వెంకయ్యనాయుడుతో కులాసా కబుర్లు 2



### బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్

# సెంట్రిక్ ఘాట్స్

### గోదావరి, కృష్ణా పుష్కరాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం)

గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలను ..మిగతా 2లో

## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీల్ కార్కీ!



ఖాట్మండ్, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం)

జెనరేషన్ జెడ్ ఆందోళనలతో అల్లకల్లోలంగా మారిన నేపాల్‌లో ఆ దేశ తాత్కాలిక ప్రధానిగా సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సుశీల్ కార్కీ బాధ్యతలు చేపట్టేందుకు దాదాపు మార్గం సుగమం అయ్యింది. సుశీల్ కార్కీకి ప్రధానిగా బాధ్యతలు అప్పగించాలని జెనరేషన్ జెడ్ నిరసనకారుల ఆందోళనకు మద్దతుగా ఆ దేశ అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడేల్, ఆర్మీ చీఫ్ ఆశోక్ రాజ్ సిగ్డేల్‌లు అంగీకరించారు. ఈ క్రమంలోనే పార్లమెంట్‌ను సైతం రద్దు చేశారు. ఈ నేపథ్యంలో సుశీల్ కర్కి తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు స్వీకరించడం ఖరారైంది. ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమం కూడా సాధ్యమైనంత తొందరగానే ఉంటుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. వీలైతే ఈ రాత్రే ..మిగతా 2లో

# సింగరేణి కాలరీస్ తెలంగాణ ఆత్మ

### ఇంకా ఉత్పత్తి పెంచాలి: ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం)

సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఇతర ఖనిజాల వైపు కూడా మళ్లుతోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సింగరేణి మారుతోందని ఆయన వివరించారు. ఆ సంస్థ సీఎండీ ఎన్. బలరాంతో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ లో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాకులు దక్కడం లేదని ఆవేదన చెందారు. సంస్థ కేవలం ఉపాధికే పరిమితం కాకుండా స్థానికులకు ఒక నమ్మకం కలిగిస్తోందని డిప్యూటీ సీఎం వివరించారు. కీలక ఖనిజాల వెలికితీతలో అవకాశం కల్పించాలి : కొత్త బ్లాకులను కేటాయించకపోవడం వల్ల సింగరేణి సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కర్ణాటకలో రాగి, బంగారం గనుల తవ్వకాల వేలంలో, రాయచూర్, ..మిగతా 2లో

# కోల్ ఇండియా ఉద్యోగులకు కేంద్రం శుభవార్త

### కిషన్ రెడ్డి కీలక ప్రకటన

### బొగ్గు గని రెగ్యులర్ కార్మికులకు రూ.కోటి అదనపు బీమా

### కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా సౌకర్యం

### స్వాతంత్ర్యం తర్వాత తొలిసారిగా ఉద్యోగులందరికీ డ్రెస్ కోడ్

### రెగ్యులర్ ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు

హైదరాబాద్ సెప్టెంబర్ 12

బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కోల్ ఇండియాలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ప్రయోజనాలు కల్పిస్తూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన



చేశారు. ఇందులో భాగంగా రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా కవరేజీతో పాటు, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా కార్మికులు, అధికారులందరికీ ఒకేరకమైన డ్రెస్ కోడ్ ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. రాంచీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు, విశ్వకర్మ పూజను పురస్కరించుకుని ఈ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఈ కొత్త పథకాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, కోల్ ఇండియాలోని రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా లభిస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా వర్తిస్తుందని వివరించారు. దీంతో పాటు, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 15 లక్షల ..మిగతా 2లో

## కర్ణాటకలో మళ్లీ 'కులగణన'

### సిద్ధరామయ్య సంచలన ప్రకటన

### సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 మధ్య సర్వే

### దీని ద్వారా 7 కోట్లమంది ప్రజల సామాజిక విద్యా పరిస్థితిని అంచనా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం)




కర్ణాటకలో 'కులగణన'గా ప్రసిద్ధిగాంచిన రాష్ట్ర సామాజిక విద్యాసర్వేను చేపట్టను న్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. 420 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ సర్వేను జూన్ 12న కర్ణాటక మంత్రివర్గం ఆమోదించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 మధ్య సర్వే నిర్వహిస్తామన్న ..మిగతా 2లో

# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి...

విజయం సాధించారు. ముందుకు నుంచి ఉన్న అంచనాల తగ్గట్లు ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడు ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఇప్పుడు రాధాకృష్ణన్‌తో ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేయించారు. అయితే రాజీనామా చేసిన తర్వాత ధన్‌ఖడ్ బహిరంగ కార్యక్రమంలో కనపడడం నేడే తొలిసారి.



## సీపీ రాధాకృష్ణన్ ఎవరు?

సీపీ రాధాకృష్ణన్ 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. ఆయన పూర్తి పేరు చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్. ఇందులో పొన్నుసామి ఆయన తండ్రి పేరు. దీదీూ పట్టభద్రుడైన సీపీ రాధాకృష్ణన్, కళాశాల రోజుల్లో టేబుల్ టెన్నిస్, అథ్లెట్‌గా ఉన్నారు. క్రికెట్, వాలీబాల్ క్రీడలపై అమితాసక్తి కనబరిచేవారు. భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ స్థాయికి చేరుకోవాలనే కోరికతో ఆయన పేరునే రాధాకృష్ణన్‌కు ఆయన తల్లి పెట్టారు.

సీపీ రాధాకృష్ణన్ 16వ ఏట నుంచి ఆూా, జన్‌సంఘ్‌లతో కలిసి పనిచేశారు. కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి 1998, 1999 ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. 2004 నుంచి 2007 వరకు తమిళనాడు దీజ్రీ అధ్యక్షుడిగా పనిచేశారు. అప్పట్లో 93 రోజులపాటు తమిళనాడులోని ప్రతి నియోజకవర్గాన్ని చుడుతూ 19వేల కిలోమీటర్ల మేర రథయాత్ర నిర్వహించి నదుల అనుసంధానం, అంటరానితనం, ఉగ్రవాదం నిర్మూలన గురించి ప్రచారం చేపట్టారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసిన రాధాకృష్ణన్ 3.89 లక్షల ఓట్లతో రెండోస్థానానికి పరిమితమయ్యారు.

2019 ఎన్నికల్లోనూ కోయంబత్తూరు స్థానం నుంచి పోటీచేసిన రాధాకృష్ణన్ ఓటమి పాలయ్యారు. 2023 ఫిబ్రవరి 12న తొలిసారి ఝార్ండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. 2024 మార్చి 19న అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాజీనామాతో ఆ మరుసటిరోజు నుంచి తెలంగాణ గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. 2024 జులై 27న మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ అయిన ఆయన ప్రస్తుతం అక్కడే సేవలందిస్తున్నారు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో గెలిచిన ఆయన సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకటరామన్‌ల తర్వాత తమిళనాడు నుంచి ఆ పీఠాన్ని అధిష్ఠించిన మూడో వ్యక్తిగా రికార్డులకెక్కారు.

సీపీ రాధాకృష్ణన్ 1998, 1999లో ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ–జౌళి ఛైర్మన్‌గా, పార్లమెంటరీ కమిటీ–పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్, కన్సల్టేటివ్ కమిటీ, స్టాక్ ఎక్స్ఛేంజ్ అక్రమాలపై దర్యాప్తునకు సంబంధించిన పార్లమెంటరీ ప్రత్యేక కమిటీలలో సభ్యుడిగా పనిచేశారు. 2004లో పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో భాగంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. తైవాన్‌కు వెళ్లిన మొదటి పార్లమెంటరీ ప్రతినిధి బృందంలోనూ ఆయన సభ్యుడిగా ఉన్నారు. సీపీ రాధాకృష్ణన్ 2016 నుంచి 2020 మధ్యకాలంలో కాయిర్–కొబ్బరి పీచు బోర్డు ఛైర్మన్‌గా సేవలందించారు. 2020లో కేరళ బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా నియమితులై 2022 వరకు పనిచేశారు. ప్రస్తుతం దేశ రెండో అత్యున్నత పదవికి ఎన్నికయ్యారు.

# సింగరేణి కాలరీస్ తెలంగాణ ఆత్మ

మొదటి పేజీ తరువాయి...

దేవదుర్గ్ బెల్ట్‌లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో సింగరేణి పాల్గొన్నదని ఆయన వెల్లడించారు. రాగి, బంగారం మైనింగ్‌ను ఏ సంస్థ చేసినా సింగరేణికి 37.75 శాతం వాటా దక్కుతుందని చెప్పారు. గ్రీన్ ఎనర్జీలో కూడా సింగరేణి సంస్థ ప్రవేశించిందన్నారు. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని కోరారు. కీలక ఖనిజాల తవ్వకాల కోసం సింగరేణి గ్లోబల్ అనే పేరుతో వెళ్తుందని స్పష్టం చేశారు. అలా అయితే మూసేయాల్సిన పరిస్థితి వస్తుంది : దేశంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలంలో కొన్నాళ్లుగా సింగరేణి పాల్గొనటం లేదని భట్టి విక్రమార్క తెలిపారు. ఎందుకు పాల్గొనటం లేదో తాము పరిశీలించామని, వేలం ద్వారా పొందే రాయల్టీ ఆ రాష్ట్రాలకే చెందుతుందన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయన్నారు. కొత్త బ్లాక్‌లు రాకుంటే సింగరేణి మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. సింగరేణికి కొత్త బ్లాక్‌లు రాకపోవడంతో ఆ సంస్థతో పాటు రాష్ట్రానికి నష్టమని వివరించారు. దేశంలో కొత్తగా 109 బొగ్గు గనులను ప్రభుత్వరంగ సంస్థలు దక్కించుకున్నాయన్న ఆయన, ఇతర రాష్ట్రాల్లోని సంస్థలు కొత్త గనులు దక్కించుకుంటే రాష్ట్రంలో ఉన్నవే మూతపడే పరిస్థితి వచ్చిందన్నారు. సింగరేణి సంస్థ కొత్త గనుల వేలంలో పాల్గొనకుండా ఎందుకు చేశారో తెలియదన్నారు. ఇకపై గనులకు ఎక్కడ వేలం జరిగినా సింగరేణి సంస్థ పాల్గొంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.

# నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీల్ కార్కీ!

మొదటి పేజీ తరువాయి...



ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉంది. సుశీలా కార్కీ 2016 జూలై నుండి 2017 జూన్ వరకు నేపాల్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. నేపాల్ చరిత్రలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవి చేపట్టిన తొలి మహిళ. 1970లలో న్యాయవాదిగా తన కెరీర్ ప్రారంభించిన ఆమె.. 2009లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2010లో శాశ్వత న్యాయమూర్తిగా ప్రమోషన్ పొందారు. తాజాగా, నేపాల్‌లో నెలకొన్న అంతర్యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుశీలా కార్కీ తన పదవీకాలంలో అవినీతిపై పోరాడారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆమె ఇచ్చిన ముఖ్యమైన తీర్పుల్లో.. మహిళలు తమ పిల్లలకు పౌరసత్వ హక్కులు ఇవ్వగలగడం. ఇది నేపాల్‌లో లింగ సమానత్వం దిశగా కీలక అడుగులు పడేలా చేసింది. ఈ తీర్పుతో సుశీలా కార్కీపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం కూడా వచ్చినప్పటికీ..ప్రజా వ్యతిరేకతతో అది వెనక్కి తీసుకున్నారు. నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతున్న సమయంలో ఆ దేశ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి అయిన సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా నియమిస్తే బాగుంటుందని జెన్‌జీ భావించింది. నేపాల్ రాజకీయ సంక్షోభ సమయంలో పాలనను గాడినపెట్టడం,పాలనపై విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ఆమె నాయకత్వం సరైందనే యోచనలో ఉంది. మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామాతో.. దేశాన్ని నిష్పాక్షికంగా ముందుకు నడిపించగల నాయకురాలు ఆమెనేంటూ నేపాల్ పౌరులు ఆమెకు మద్దతు పలుకుతున్నారు.

# కోల్ ఇండియా ఉద్యోగులకు కేంద్రం శుభవార్త

మొదటి పేజీ తరువాయి...

నుంచి రూ. 25 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

ఉద్యోగులకు గౌరవప్రదమైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో దేశంలోని అన్ని బొగ్గు గనుల్లో ఒకేరకమైన డ్రెస్ కోడ్ తీసుకువస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. ఈ యూనిఫామ్‌లను కోల్ ఇండియా సంస్థే అందిస్తుందని, ఇది అధికారులకు కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.

మోదీ ప్రభుత్వ హయాంలో బొగ్గు రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి మొదటిసారిగా ఒక బిలియన్ టన్నులు దాటిందని, దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ. 60 వేల కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశామని చెప్పారు. ప్రభుత్వం కేవలం బొగ్గుపైనే కాకుండా, కీలక ఖనిజాల అన్వేషణపై కూడా దృష్టి సారించిందని, ఇందుకోసం రూ. 32 వేల కోట్లతో 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్' ప్రారంభించినట్లు ఆయన గుర్తుచేశారు. దేశంలో 74 శాతం విద్యుత్ థర్మల్ పవర్ నుంచే ఉత్పత్తి అవుతున్నందున, ఇంధన భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.



# సేవా పక్వాడ.. కార్యక్రమం విజయవంతం చేయాలి

## పక్షం రోజులు - పలు సేవా కార్యక్రమాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12(నమస్తే ఉదయం)సేవా పక్వాడ కార్యక్రమం విజయవంతం చేయాలని బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధా రెడ్డి అన్నారు. శుక్రవారం కెటి దొడ్డి మండలంలో మండల అధ్యక్షుడు శ్రీపాద రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా... నిర్వహించబోయే సేవా కార్యక్రమాలపై సేవా పక్వాడ మండల కార్యశాల ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి యువ నాయకురాలు డికె.స్నిగ్ధా రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఈసారి మన దేశ ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా పక్వాడ పేరుతో వినూత్నంగా నిర్వహించుకోబోతున్నాం.నరేంద్ర మోడీ పుట్టిన రోజు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు సేవా పక్వాడ పేరుతో పలు కార్యక్రమాలు .సెప్టెంబరు 17 నుంచి దేశ వ్యాప్తంగా బిజెపి శ్రేణులు అందరూ ప్రజలు వద్దకు వెళతారు.– సెప్టెంబరు 17న రాష్ట్ర, జిల్లా, మండల, బూత్ స్థాయిలలో అనేక సేవా, ఇతర కార్యక్రమాలు చేపట్టాలి .ముఖ్యంగా.. అన్ని మండల కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు .ప్రధాని నరేంద్ర మోడి 75 వ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి చోటా 75 మందికి తగ్గకుండా రక్తదానం చేయాలని అన్నారు.ఈ నెల 18వ తేదీన స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా మీ మీ మండలాలు, గ్రామాలలోని పాఠశాలలు, పంచాయతి కార్యాలయాలు, గ్రామాల్లో క్లినింగ్ ప్రోగ్రామ్ చేయాలని అన్నారు..ర్యాలీలు, ప్రదర్శనలు– మండల, జిల్లా స్థాయిల్లో ప్రజల్లో అవగాహన కలిగించేలా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగానా ర్యాలీలు, ప్రదర్శనలు చేయాలి.ఈ నెల 21వ తేదీన బూత్ స్థాయి నుంచే అందరినీ ఇందులో భాగస్వామ్యం చేయాలి..ఉచిత వైద్య శిబిరాలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేసి, వైద్య పరీక్షలు , మందులు కూడా ఉచితంగా ఇచ్చేలా చూడాలి 25 వ తేదీన ఫోటో ఎగ్జిబిషన్– ప్రధానమంత్రి మోడి పుట్టినరోజు రోజున ఆయన జీవితంలో ముఖ్య ఘట్టాలని వివరిస్తూ ప్రత్యేక ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేయాలి 25 వ తేదీన మేధావుల సదస్సు– రెండో విడత ఉచిత రక్తదాన శిబిరాలు, మోదీ, దిన్ దయాల్ గ జీవిత విశేషాలపై ఇంటలెక్చువల్స్ (మేధావుల) సదస్సు ఏర్పాటు చేయాలి.– 25వ తేదీన సెమినార్లు ఏర్పాటు చేసి దీన్ దయాళ్ ఉపాధ్యాయ గురించి వివారించాలి .. 27 వ తేదీన సేవా కార్యక్రమాలు– దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టాలి.ఈ నెల 28 వ తేదీన డాక్యుమెంటరీలు, పుస్తకాలు– అంతే కాదు మీ మీ బూత్ ల పరిధిలో కేంద్రం పని తీరుపై లఘుచిత్ర ప్రదర్శనలు, డాక్యుమెంటరీ లు రూపొందించాలి– మోడీ జీవిత చరిత్ర పుస్తకాలను ప్రజలకు పంపిణీ చేయాలి ఏక్ పేడ్ మాకే నాం పే– అక్టోబర్ 2న మహాత్మా గాంధీకి లాల్ బహుదూర్ శాస్త్రి గారికి నివాళులర్పించాలి. ఖాదీ ఉత్పత్తులు కొనుగోలు చేయాలి.. దసరా పండుగ సందర్భంగా స్వచ్ఛ భారత్ నిర్వహించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు , జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా కోశాధికారి మీర్జాపురం రామచంద్ర రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షుడు అనసూయమ్మ అనిమి రెడ్డి ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,బిజెపి నాయకులు అశోక్, వీరేశ్ తదితరులు ఉన్నారు..

# బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




బుద్వేల్, సెప్టెంబరు 12(నమస్తే ఉదయం): భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు పురస్కరించుకొని శుక్రవారం బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్ ఐ పీ హెచ్ ఎం) లో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్ పీ హెచ్ ఎస్ బుద్వేల్ పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణి మాట్లాడుతూ, రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి ఒక రాష్ట్రపతిగా ఎదిగారన్నారు. వారి ప్రేరణను పొంది విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని అప్పుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషిస్తారని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఖలీద్, హస్నోదిన్, ఆంజనేయులు, సబిహారూహి, సుష్మ, సుజాత, సత్తయ్య గౌడ్, అశోక్, మాధవి, రమా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ డిస్ట్రిక్ట్ తైక్వాండో టోర్నమెంట్ ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 ( నమస్తే ఉదయం) గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో జోగుళాంబ గద్వాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్టిక్ తైక్వాండో ఛాంపియన్షిప్ క్రీడలకు ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ హాజరై ప్రారంభించారు. ఈ చాంపియన్ షిప్ టోర్నమెంట్ లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి "క్యాడెట్ " "సీనియర్" విభాగంలో 800 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రీడల్లో గెలుపొందిన వారు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, రాయబరేలి జిల్లాలో నవంబర్ 7వ తేదీ నుండి 10 తేదీ వరకు జరగబోయే జాతీయ స్థాయి తైక్వాండో క్రీడల్లో పాల్గొంటారని జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు మాస్టర్ ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ పి జితేందర్, రిటైర్డ్ డివైఎస్ఓ బిఎస్ ఆనంద్ తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ కె. శ్రీహరి, ట్రెజరర్ జి. సంతోష్, టెక్నికల్ కమిటీ చైర్మన్ జి. వెంకటస్వామి, గద్వాల జిల్లా సీనియర్ క్రీడాకారులు పిఎస్. శ్రీనివాస్ శెట్టి టి. రంగస్వామి ,టి.మారుతి, ఎ.బాలకృష్ణ బి.రామాంజనేయులు, లింగేష్ శ్రీను, సుధీర్ కుమార్ , మరియు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రెసిడెంట్ సెక్రెటరీ లు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో జగదీప్ ధన్‌ఖడ్

## రాజీనామా తరవాత తొలిసారి దర్శనం

## వెంకయ్యనాయుడుతో కులాసా కబుర్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం)

మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు దర్శనమిచ్చారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. రాజీనామా అనంతరం ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించడం ఇదే తొలిసారి. ప్రొటోకాల్ ప్రకారం.. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఆయన నిర్ణయం అందరినీ షాక్‌కు గురి చేసింది. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోయారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. ధన్‌ఖడ్‌ను తాము చేరుకోలేకపోతున్నామని, ఆయన ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. ఆయన ఆరోగ్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసినప్పటి నుంచి ధన్‌ఖడ్ గురించి ఎలాంటి సమాచారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన భద్రతపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది..? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా..? అని ప్రశ్నించారు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ ఎంపీలు ప్రయత్నించినట్లు– చెప్పారు. కానీ, ఆయన్ని చేరుకోలేకపోతున్నట్లు– వెల్లడించారు. ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో జూలై 21 రాజీనామా తర్వాత అదృశ్యమైన ధన్‌ఖడ్.. ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అధికారిక కార్యక్రమానికి హాజరై తనపై వస్తున్న వార్తలకు చెక్ పెట్టారు. ప్రమాణ స్వీకరం కార్యక్రమంలో మరో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పక్కనే కూర్చుని సంభాషిస్తూ కనిపించారు. ఎంతో ఉల్లాసంగానూ ఉన్నారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు– తెలిపారు. అయితే, నోట్ల కట్టల కేసుకు సంబంధించిన జస్టిస్ యశ్వంత్‌వర్మ అభిశంసన వ్యవహారంలో కేంద్రంతో విభేదాలు రావడం వల్లే ఆయన వైదొలిగినట్లు– విపక్షాలు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పదవిని వీడిన తర్వాత తొలిసారి ధన్‌ఖడ్ బయట కనిపించారు.

# బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్

మొదటి పేజీ తరువాయి...

క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతోపాటు ఇతర ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేకంగా జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రతీ ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరుగా ఘాట్స్ డిజైన్లు రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల్లో పర్యాటక శాఖ, నీటిపారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# కర్ణాటకలో మళ్లీ 'కులగణన'

మొదటి పేజీ తరువాయి...

సీఎం పూర్తి శాస్త్రీయంగా దీన్ని పూర్తిచేస్తామని వివరించారు. సర్వేలో మొత్తం 60ప్రశ్నలు ఉంటాయన్న ముఖ్యమంత్రి 7 కోట్లమంది ప్రజల సామాజిక విద్యా పరిస్థితిని అంచనా వేసేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర వెనకబడిన వర్గాల కమిషన్ ఛైర్మన్ మధుసుదన్ నాయక్ నేతృత్వంలో సర్వే చేసి డిసెంబర్‌లోగా రిపోర్టును కమిషన్ ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంది. దసరా సెలవుల సమయంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని లక్షా 75 వేలమంది ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొంటారు. ఇందుకు 20 వేల రూపాయలను వారి ఇవ్వనున్నారు.

సర్వేలో 325 కోట్లు ఇందుకే కేటాయించారు. 2015లో సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వే కోసం కర్ణాటక ప్రభుత్వం 165 కోట్లు ఖర్చుచేసింది. అయితే సర్వే అశాస్త్రీయంగా జరిగిందంటూ ఆధిపత్య వొక్కలిగలు, వీర శైవ లింగాయత్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొత్త సర్వే కోసం డిమాండ్ చేయడంతో ఆ సర్వేను రద్దు చేశారు. తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ఇతర నేతల ఆదేశాలతో కొత్త సర్వే నిర్వహించేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమైంది.

# సౌర విద్యుత్‌తో ఆర్థిక లబ్ధి

**సౌర విద్యుత్తు వినియోగంతో ఆర్థికంగా లబ్ధి చేకూరుతుంది**

**సౌర విద్యుత్ మాత్రమే ఏకైక ప్రత్యామ్నాయ వనరు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



విద్యుత్ అధికారులతో సౌర విద్యుత్తు వినియోగం పెంచాలని సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

జనగామ, సెప్టెంబర్ 12 ( నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో విద్యుత్ శాఖ ఇంజనీర్లకు సౌర విద్యుత్ ను విస్తృత పరచాలని గొప్ప ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి 'పీఎం - సూర్య ఘార్ : ముఫ్త్ బిజిలి యోజన' పైన రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. రూరల్ ఎలెక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసి), జాతీయ విద్యుత్ శిక్షణా సంస్థ (ఎన్పిటిఐ), బెంగళూరు ఆధ్వర్యంలో డైరెక్టర్ వెంకట సుబ్బయ్య, విద్యుత్ శాఖ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్ లు టిజిఎన్పిడిసిఎల్ ఇంజనీర్లకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యుత్ కు ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం సౌర విద్యుత్తు కు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.సౌర విద్యుత్ వినియోగంతో వినియోగదారులు ఆర్థికంగా లబ్ది పొందవచ్చునని తెలియజేశారు. లబ్ధిదారులు తమ ఇళ్ల పైన, ఉపయోగంలో లేని వ్యవసాయ భూములలో సౌర విద్యుత్ ప్యానెల్లని ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి విద్యుత్ బిల్లుల రూపంలో డబ్బు ఆదా అవుతుందని అంతేకాకుండా గ్రిడ్ కి కనెక్ట్ చేయడం ద్వారా ప్రత్యామ్నాయంగా ఆదాయం వస్తుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో కేవలం 317 సౌర విద్యుత్ నెట్ మీటర్ కనెక్షన్లు ఉన్నాయని, ఈ సంఖ్యను పెంచడానికి అధికారులు, ఇంజనీర్లు సిబ్బంది మరింతగా కృషి చేయాలన్నారు.సౌర విద్యుత్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకొని తోటి వినియోగదారులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తికి వినియోగిస్తున్నటువంటి ఇంధన నిలువలు భవిష్యత్తులో కొరత ఏర్పడడం తో పాటు పర్యావరణం కాలుష్యం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ పరిస్థితుల్లో సౌర విద్యుత్ మాత్రమే ఏకైక ప్రత్యామ్నాయ వనరుగా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పథకాన్ని సాధ్యమైనంత మేరకు ప్రజల్లోకి తీసుకెళ్లి, అవగాహన కల్పించడం , గృహ నిర్మాణాల పైనే సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఇంజనీర్లకు కలెక్టర్ సూచించారు. జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వేణు మాధవ్ మాట్లాడుతూ గృహ నిర్మాణాల పైన సౌర విద్యుత్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకున్నట్లయితే ప్రభుత్వం నుండి 1 కిలో వాట్ కు 30వేల రూపాయలు, 2 కిలో వాట్లకు 60వేల రూపాయలు, 3 కిలో వాట్లకు 78వేల రూపాయలు సబ్సిడీ లభిస్తుందన్నారు.సుమారు 300 యూనిట్లు వినియోగించే వినియోగదారుడికి ఒక సంవత్సరంలో దాదాపు 20వేల రూపాయలు విద్యుత్ బిల్లుల రూపంలో డబ్బు మిగులుతుందని చెప్పారు. శిక్షణా తరగతులను అధికారులు, ఇంజనీర్లు సద్వినియోగం చేసుకొని సౌర విద్యుత్ చేపట్టే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.ఓ జయరాజ్ , డీ.ఈ. టెక్నికల్ గణేష్ , ఘనపూర్ డీ.ఈ. రాంబాబు , జనగాం డీ.ఈ. లక్ష్మీ నారాయణ రెడ్డి , సబ్ డివిజన్ల ఏ.డీ.ఈ లు, సెక్షన్ ఏ.ఈ. లు, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



పాలకుర్తిలో నూతనంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ స్కూలు సందర్శించిన అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్

## విద్యార్థులకు పాఠశాలకు వెళ్లాలనే ఆసక్తి కలిగించాలి

**పాఠశాలను అందమైన బొమ్మలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి**

**ఆట పాటలతో విద్య బోధన జరగాలి**

**అధికారులకు సూచించిన అదనపు కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి పింకేశ్ కుమార్**

జనగామ, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం): జిల్లా లోని పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ తరగతులను జిల్లా అదనపు కలెక్టర్, విద్యా శాఖ అధికారి పింకేశ్ కుమార్, సంబంధిత మండల అధికారులతో శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ క్లాస్ చదువుతున్న విద్యార్థులను పరిశీలిస్తూ, విద్యార్థులు నేర్చుకుంటున్న అంశాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రీ ప్రైమరీ తరగతి గదిని పరిశీలించి పిల్లలకు ఆకర్షిణియంగా ఉండే బొమ్మలను పెయింటింగ్ చేయాలని ఏజెన్సీ వారిని ఆదేశించారు. క్లాస్ రూమ్ లో గోడలకు డోర్స్ కి, కిటికీలకు, వరండాలో ఆకర్షణీయమైన కలర్స్ వేయాలని, అలాగే తెలుగు, ఇంగ్లీష్ ఆల్ఫాబెట్స్ సంబంధించిన అంశాలను పెయింటింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పాఠశాలలోని ఇతర తరగతి గదులను పరిశీలించి పాఠశాల చాలా ఆకర్షణీయంగా, అందంగా తీర్చిదిద్దారని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ను అభినందించారు. పాఠశాల గ్రంథాలయంను సందర్శించి గ్రంథాలయంలో వివిధ పుస్తకాలను చదువుతున్న విద్యార్థులతో పాటు కొద్దిసేపు కూర్చొని వారు చదువుతున్న పుస్తకాలను, వాటిలోని అంశాల గురించి విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని పిలిచి గ్రంథాలయ పుస్తకాన్ని చదువమని ప్రోత్సహించారు. పాఠశాల ఉపాధ్యాయులు అందర్నీ అభినందించారు. పక్కనే ఉన్న భవిత సెంటర్ ను సందర్శించి విద్యను అభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పరిశీలించి వారికి సంబంధించిన అవసరాలను తెలుసుకున్నారు. అలాగే భవిత సెంటర్లో కూడా పిల్లలకు ఆకర్షణీయంగా ఉండడానికి రకరకాల పెయింటింగ్స్ వేయమని భవిత కేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దాలని ఆ పెయింటింగ్ ఏజెన్సీ వారిని ఆదేశించారు.అదే మండలం లోని ఎస్ఎల్ఎన్ ఈవెంట్ మేనేజ్మెంట్ , శృతివనం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వసంత, డిపిఓ స్వరూప, ఎ.ఎం.ఓ. శ్రీనివాస్, ఎం.ఈ.ఓ.నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,మండల అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించాలి

**వనపర్తి జిల్లా ఎం.పీ ఓ. జి.సుదర్శన్**



కొత్తకోట, సెప్టెంబర్ 12(నమస్తే ఉదయం) విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించాలని వనపర్తి జిల్లా ఎంపి.ఓ.జి సుదర్శన్ అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహని జి సుదర్శన్ ఎం పి ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనాన్ని సమకూర్చాలని, విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించి, విద్యార్థులతో అనుమతించే నాయకత్వంతో మెలిగి వారి సామర్థ్యాలను వెలికి తీసి ఎప్పటికప్పుడు మెరుగుపరిచే విధంగా వారిని అన్ని రంగాలలో విద్యా,ఆటపాటలలో తోడ్పాటును అందిస్తూ వినోదపరితమైన జీవితాన్ని అందివ్వాలని చెప్పారు. వసతి గృహ సిబ్బంది కూడా విద్యార్థులతో సఖ్యతగా మెలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్ సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## శిక్ష అంటే దండన మాత్రమే కాకుండా ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని వినూత్న తీర్పు

**గౌరవ కోర్టు విధించిన శిక్షను అమలుపరచిన పోలీసులు**

**మద్యం సేవించడం ద్వారా కలిగే దుష్ప్రభావాలను ప్లకార్డులు ప్రదర్శించి వాహన దారులకు అవగాహన కల్పించిన నిందితులు**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12(నమస్తే ఉదయం)బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన ఇద్దరు నిందితులకు గద్వాల్ మొదటి అదనపు కోర్టు జడ్జి కొత్త చట్టాలను అమలుపరుస్తూ గద్వాల్ ప్రభుత్వ హాస్పిటల్ ముందు ఉన్న కూడలిలో మద్యం సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి నిందితులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ వాహన దారులకు అవగాహన కల్పించాలని గురువారం శిక్ష విధించిగా నిందితులకు ఇట్టి శిక్షను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్సై బాలచందర్ శుక్రవారం అమలుపరచారు. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 9న రాత్రి సమయంలో కేటీ దొడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలో సిబ్బంది బ్లూ కోల్ట్ డ్యూటీలో తిరుగుతూ ఉండగా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న అంబి రాజు, వీరన్న, గ్రామము అను ఇద్దరిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకవచ్చి వారి పై సెక్షన్ 355 భారతీయ న్యాయ సంహిత ప్రకారం ఈ-పెట్టి కేసు నమోదు చేశారు. తదుపరి గురువారం చార్జ్‌షీట్‌ను 1వ. అదనపు. %జీఫీజవీ% కోర్టులో దాఖలు చేశారు.జడ్జి డి. ఉదయ నాయక్ లి నిందితులైన అంబి రాజు, వీరన్నలకు కొత్త చట్టం ప్రకారం సామాజిక సేవలో భాగంగా నిందితులు శుక్రవారం ఉదయం 10:30 నుంచి 11:30 వరకు గద్వాల్ ఆసుపత్రి ఎదుట ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ "టి" జంక్షన్ వద్ద మద్యం వల్ల కలిగే దుష్ప్రభవాల పై ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా సామాజిక సేవ చెయ్యాలని తీర్పు ఇవ్వవ్వగా ఇట్టి తీర్పును జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్సై నిందితుల ద్వారా మద్యం వద్దు -ఫ్యామిలీ ముద్దు, మద్యం సేవించి వాహనాలు నడుపరాదు, మద్యం సేవించి వాహనం నడిపినచో శిక్షర్హులు నినాదాలతో ప్లకార్ట్స్ ప్రదర్శిస్తూ వాహన దారులకు అవగాహనా కల్పించడం జరిగింది.ఈ తీర్పుతో శిక్షలు అంటే దండన మాత్రమే కాకుండా కొత్త చట్టాలను అనుసరించి గౌరవ కోర్టు నిందితులకు విధించిన శిక్ష పట్ల చట్టం యొక్క సరికొత్త దిశకు నాంది పలుకుతూ కోర్టు సంకేతం ఇచ్చినట్టైంది.



వర్షానికి తెగిపోయిన తాత్కాలిక రోడ్డు ను పరిశీలిస్తున్న బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు కరుణాకర్ తదితరులు

## వరద ప్రవాహానికి తెగిపోయిన గానుగుపహాడ్ బ్రిడ్జ్ తాత్కాలిక రోడ్డు

**జనగాం నుండి హుస్నాబాద్‌కు వెళ్లే ప్రయాణికులకు ఇక్కట్లు**

జనగామ, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం): జిల్లాలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి, వరద ప్రవాహానికి జనగామ మండలం గానుగుపహాడ్ గ్రామంలో ఉన్న జనగామ హుస్నాబాద్ రహదారిలో గానుగుపహాడ్ బ్రిడ్జ్ వద్ద తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయినది. జనగాం నుండి హుస్నాబాద్ కు వెళ్లే ప్రయాణికులకు ఇక్కట్లుపడుతున్నారు. ఈ రహదారి విజయవాడ నుండి మహారాష్ట్ర కు దగ్గరి దారి కావడం తో నిత్యం వందలాది వాహనాలు వెళ్లుతుంటాయి.బ్రిడ్జ్ అసంపూర్ణంగా నిర్మించడం వల్ల తాత్కాలిక రోడ్డు ప్రతి సంవత్సరం వర్షానికి కొట్టుకుపోవడం జరుగుతుంది. ఇక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**జనగామకు శాపంగా మారిన స్థానికేతర నాయకులు**

**అధికారుల, పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

**గానుగుపహాడ్- చీటకోడూరు బ్రిడ్జిల సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్**

శుక్రవారం ఈ రోడ్డు ను పరిశీలించిన గానుగుపహాడ్ చిటకోడూరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ స్థానికేతరులు జనగామ ఎంఎల్ఏ గా గెలవడం,పోటీ చేయడం వల్ల జనగామ ను పట్టించుకోవడం లేదు అని గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి లు నిర్మించాలని సాధన సమితి ఆధ్వర్యంలో జనగామ కలెక్టర్ కార్యాలయం వద్ద 21 రోజు రిలే నిరాహారదీక్షలు చేసిన పట్టించుకోలేదని గత రెండు సంవత్సరాల నుండి కలెక్టర్, ఎంఎల్ఏ,ఎంపీ, డిసిసి అధ్యక్షుడు,మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చాము అని రెండు నెలల వ్యవధిలో రెండు ప్రమాదాలు జరిగినా కలెక్టర్,ఎంఎల్ఏ, డిసిసి అధ్యక్షుల కు సోయి లేదని విమర్శించారు. దడిగే సందీప్ మాట్లాడుతూ... ఇప్పటికీ అయినా బ్రిడ్జి ల నిర్మాణం పూర్తి చేయకుంటే మరొక ఉద్యమానికి స్వీకారం చుడుతాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో అర్జున్ పుట్టల,భూక్యా రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గానుగుపహాడ్ బ్రిడ్జి వద్ద తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు వరద నీటికి కొట్టుకుపోయిన దృశ్యం

# స్థానిక సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యేల పనితీరును ప్రజలు ఎండగట్టాలి

**మోకు కనకా రెడ్డి సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి**




జనగామ, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం): సిపిఎం జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను స్థానిక ఎమ్మెల్యేలు మరియు ఎంపీలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు వర్షాకాలంతో ఎక్కడి రోడ్లు అక్కడనే గుంతలు గుంతలు గా మారి అనేకమైన ప్రమాదాలకు గురవుతున్నారు చిన్న పిల్లలు స్కూలుకు పోతున్న సందర్భంలో ప్రమాదాలు ఐతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రధానంగా జనగామ నుండి హుస్నాబాద్ వెళ్లే మెయిన్ రోడ్డు పూర్తిగా కోట్టుక పోయింది కాబట్టి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. యుద్ధం ప్రాతిపదికన బ్రిడ్జిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో వీధిలైట్లు కూడా వేయడం లేదు ఎందుకు వేయడం లేదు అని అంటే గ్రామపంచాయతీలో కేంద్రం నుండి గాని రాష్ట్రం నుండి గాని బడ్జెట్ లేవు అని అంటున్నారు ప్రజలు రాత్రిపూట కుక్కలతో కోతులతో అనేకమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. . జనగామ జిల్లా కేంద్రంలో అవినీతితో అధికారులు ఉన్నారని, ఉద్యోగులు సమయపాలన లేకుండా పనిచేస్తున్నారన్నారు. ప్రధానంగా చంపక్ హిల్స్ హాస్పిటల్ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లు ప్రైవేటు హాస్పటల్ పెట్టుకుని ప్రజలకు సేవలు అందించకుండా ఎక్కువ వాళ్ళ హాస్పిటల్ లోనే సమయానికి వచ్చి గవర్నమెంట్ హాస్పిటల్ లో హాజరు వేసుకొని పోతున్నరన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలు కలెక్టర్ స్పందించి అధికారుల సమయపాలన చూస్తూ ప్రజలకు పాలన అందించాలని అన్నారు. జనగామ పట్టణంలో, గ్రామాలలో పారిశుధ్యం అనేది లేదు ఎందుకంటే వర్షాకాలం కాబట్టి అనేకమైనటువంటి దోమల ద్వారా డెంగ్యూ జ్వరాలు ప్రభలుతున్నాయి . గతంలో వర్షాకాలం రాగానే గ్రామాలలో పట్టణ వార్డులలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ ఫాగ్ స్ప్రే దోమలను నివారించేది ఉండేది మున్సిపల్ యంత్రాంగం జనగామ పట్టణంలో యంత్రాల కొనుక్కోస్తున్నారు కానీ, ఎక్కడ చేయడం లేదు బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు పారిశుద్ధ్యమంతా అస్తవ్యస్తంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా మున్సిపాలిటీలో కుక్కలను కోతులను నివారించడంలో పూర్తిగా మున్సిపల్ కమిషనర్ విఫలమయ్యారు అని అన్నారు. జనగామ పట్టణంలో కుక్కలు కోతులు స్కూల్లో దగ్గర పిల్లలను కరుస్తూ ఉన్నాయి అధికారులు పట్టించుకోవడం లేదు ఇందిరమ్మ ఇండ్లు అని పేద ప్రజలకు ఇస్తామని గొప్పలు చెప్తున్నారు కానీ వార్డు ఆఫీసర్లు ఇండ్లు ఉన్నవారికి మళ్ళీ ఇండ్లు ఇచ్చారు ఇదేనా ఇందిరమ్మ రాజ్యము అని ప్రశ్నించారు.. జనగాం పట్టణంలో డబల్ ఫ్లోర్ బిల్డింగ్ ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంలో వార్డ్ ఆఫీసర్ల ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్లు జనగామ పట్టణంలో పూర్తిగా ప్రక్షాళన చేసి పేదవారికి ఇవ్వాలి తప్ప ఇల్లు ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వొద్దని అన్నారు . ప్లాటు లేని వారికి కూడా ఇండ్ల కోసం స్థలాన్ని కేటాయించి వారికి కూడా ఇండ్ల లోన్లు ఇవ్వాలని అన్నారు భర్త చనిపోయిన వారు ఈ 12 సంవత్సరాల కాలంలో చాలామంది పెన్షన్ కోసం అప్లై చేసుకున్నారు వీరితోపాటు వృద్ధాప్య చేనేత బీడీ వికలాంగులు మొదలైన వారు పెన్షన్ కోసం మీసేవ చుట్టూ మరియు కలెక్టర్ కార్యాలయం చుట్టూ చెప్పులు అడిగేలా తిరుగుతున్న పట్టించుకోవడం లేదు అప్లై తప్ప పెన్షన్ వచ్చేటువంటి పాపాన లేదు .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెన్షన్లు మంజూరు చేయాలని అన్నారు పట్టణంలో హైదరాబాదు రోడ్డు పెద్ద డ్రైనేజీ కడతా ఉన్నారు అది నత్త నడక నడుస్తా ఉంది వర్షాకాలం కాబట్టి ప్రజలు రాత్రి వర్షానికి నడుము లోతు నీళ్లు వచ్చి ఇబ్బందులు పడ్డారు అని అన్నారు నేషనల్ హైవే సిద్దిపేట రోడ్డు ఇటువంటి హెచ్చరిక బోర్డు లేకుండా రోడ్డు మీద పనిచేస్తున్నారు దీనివల్ల వర్షానికి రోడ్డు మొత్తం బ్లాక్ అయిపోయింది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు అని అన్నారు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ జనగామ పట్టణ బహిరంగ సభకు వస్తున్నారు కావున జనగామ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ప్రజా సమస్యలపై సిపిఎం భవిష్యత్తు వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వానికి పుచ్చుకొని ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్రీ అహల్య, రాపర్తి రాజు, సింగారపు రమేష్, బొట్ల శేఖర్,జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, బెల్లంకొండ వెంకటేష్ మునిగాల రమేష్, కొడెపాక యాకయ్య, బిట్ల గణేష్,బోడ నరేందర్, మాచర్ల సారయ్య,పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య,కళ్యాణం లింగం, బోట్ల శ్రావణ్,పల్లెర్ల లలిత, బండ సౌందర్య, సుధాకర్, పోతులూరి కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యావేత్త, సంఘసేవకులు రాపర్తి దీపక్ కుమార్‌కు

# గాన కోకిల, నంది అవార్డు ప్రధానం






చార్మినార్. సెప్టెంబర్ 13(నమస్తే ఉదయం) ఘన్సీబజార్ కు చెందిన విద్యావేత్త.సంఘసేవకులు,లార్డ్ వెన్స్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ రాపర్తి దీపక్ కుమార్ కు గాన కోకిల. నంది అవార్డు లభించింది. దాదాపుగా ఇరవై ఒక్క సంవత్సరాలు పేద విద్యార్థులకు విద్య అందిస్తున్న లార్డ్ వెన్స్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ రాపర్తి దీపక్ కుమార్ కు జగిత్యాల లోని విరూపాక్ష ఫంక్షన్ హాల్ లో గాన కోకిల కళా నికేతన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో మాజీ మంత్రి జీవనరెడ్డి, ఎమ్మెల్సీ రమణ,కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, అధ్యక్షులు రవికుమార్.సినీ నటులు శివారెడ్డి లు కలిసి అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా దీపక్ కుమార్ మాట్లాడుతూ...అవార్డు రావటం ఎంతో ఆనందం గా ఉందని తెలిపారు.లార్డ్ వెన్స్ మోడల్ హైస్కూల్ కు చెందిన ఏ. మహాలక్ష్మి కి నాట్యరత్న బెస్ట్ డాన్సర్ అవార్డు.4తరగతి విద్యార్థిని సి.వర్షిణీకి బాల రత్న బెస్ట్ డా న్సార్ అవార్డు లభించాయని దీపక్ కుమార్ వెల్లడించారు.

## ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు

# పోటెత్తిన వరద

### నిండు కుండలా జంట జలాశయాలు..గేట్లు ఎత్తివేత



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12(నమస్తే ఉదయం) భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్ జంట జలాశయాలకు వరద పోటెత్తి నిండు కుండలా మారాయి.ఎగువ నుంచి వస్తున్న వరదతో ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ఉస్మాన్ సాగర్ 4 గేట్లు 3 ఫీట్ల మేర, హిమాయత్ సాగర్ 3 గేట్లు 4 ఫీట్ల మేర ఎత్తి వరద నీటిని మూసీలోకి అధికారులు వదిలారు.ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు.ఉస్మాన్ సాగర్ పూర్తి నీటిమట్టం1790 ఫీట్లు కాగా,ప్రస్తుతం 1789.50 ఫీట్లకు వరద నీరు చేరుకుంది.హిమాయత్ సాగర్ పూర్తి నీటిమట్టం1763.50 ఫీట్లు కాగా,ప్రస్తుతం1763.20 ఫీట్లకు వరద నీరు చేరుకుంది.ఈ నీరు ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై ప్రవహిస్తున్నందున ముందు జాగ్రత్తగా సర్వీస్ రోడ్డుపై పోలీసులు రాకపోకలను నిలిపివేశారు.నార్సింగి ఔటర్ సర్వీస్ రోడ్డు,ఔటర్ ఎంట్రీ,ఎగ్జిట్ ను మూసివేశారు.మరో వైపు మూసీ ఉధృతితో మంచిరేవుల,నార్సింగి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.



నల్ల బ్యాడ్జి లు ధరించి రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ముందు నిరసన తెలుపుతున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు

## సేవ్ ఆర్టీసీ అంటు ఆర్టీసీ కార్మికులు

# నల్లబ్యాడ్జీలతో నిరసన

బుద్వేల్, సెప్టెంబరు 12 (నమస్తే ఉదయం): సేవ్ ఆర్టీసీ అంటు టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయు అనుబంధం) ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరౌతు నిరసనలో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ డిపో కార్యదర్శి వడ్డె చంద్రయ్య, హైదరాబాద్ రీజియన్ కార్యదర్శి ఎస్. క్రిష్ట లు మాట్లాడుతూ, ఆర్టీసీ ని పరిరక్షించుకోవాలన్నారు. ఆర్టీసీ లను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు సబ్సిడీ మీద ఇస్తున్నటువంటి విధ్యుత్ బస్సులను సబ్సిడీ మీద ఆర్టీసీ లకే ఇవ్వాలని కోరారు. విధ్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేయాలన్నారు. కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఖర్చుకు. ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని ఆర్టీసీ లకు చెల్లించాలన్నారు. పెండింగ్ వేతన ఒప్పందాలను వెంటనే చేసి ఏరియర్స్ చెల్లించాలన్నారు. బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ వర్క్ షాపుల తరలింపులు నిలిపివేయాలన్నారు. కార్మికులపై పని గంటల భారాన్ని తగ్గించాలని కోరారు. సర్వీసులకు శాస్త్రీయంగా పర్వే చేసి సరియైన రన్నింగ్ టెం ఇవ్వాలన్నారు. కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఖర్చుకు, ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని ఆర్టీసీ లకు చెల్లించాలన్నారు. పెండింగ్ వేతన ఒప్పందాలను వెంటనే చేసి ఏరియర్స్ చెల్లించాలన్నారు. బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ వర్క్ షాపుల తరలింపులు నిలిపివేయాలన్నారు. కార్మికులపై పని గంటల భారాన్ని తగ్గించాలని కోరారు. సర్వీసులకు శాస్త్రీయంగా సర్వే చేసి సరియైన రన్నింగ్ టైం ఇవ్వాలన్నారు. కార్మికులపై వేధింపులు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఆర్ పాపయ్య, బి.నారాయణ, చారి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాం

### కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది...

### అభివృద్ధి పనులు శూన్యం

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం)కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా నాయకులు, అధికారులు వ్యవహరిస్తున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల బోయినపల్లి డివిజన్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన పల్లి లోని షేర్ గల్లి నేమ్ బోర్డ్, నూతన మదరసాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిన పల్లి డివిజన్లోని గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఇందులో భాగంగానే హస్మత్పేట చెరువు అభివృద్ధి, ఈ ప్రాంతం వర్షాలు వచ్చినప్పుడు మునగకుండా కల్వర్టు నిర్మాణం, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసుకున్నామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పెండింగ్ పనులు కూడా పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్, సీనియర్ నాయకులు మక్కాల నర్సింగరావు, ఇజాజ్, జంగయ్య, హరినాథ్, పోచయ్య, బలవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రాజెక్ట్ అభివృద్ధి పనులను

# సత్వరమే పూర్తి చేయండి

### జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

చార్మినార్, సెప్టెంబర్ 12(నమస్తే ఉదయం) పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి ప్రాజెక్ట్స్ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు అవసమైన చర్యలు తీసుకోవాలని జీ హెచ్ యం సి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ సాలిపేట శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఉదయం చార్మినార్, ఫలక్ నుమా, రాజేంద్ర నగర్ సర్కిళ్ల పరిధిలోని చార్మినార్ ఖిల్వత్ గ్రౌండ్, బహదూర్ పురా మక్కా కాలనీ, జూ పార్కు ఫ్లైఓవర్ ఇనర్ ర్యాంప్, శాస్త్రి పురం స్విమ్మింగ్ పూల్ ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు.గత కొన్ని రోజులుగా పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రాజెక్ట్స్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారుల తో ఆరా తీశారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి, ప్రాజెక్ట్స్ నిర్మాణ పనులను పరిశీలించామన్నారు. సాంకేతిక సమస్యలను అధిగమించి సాధ్యమైనంత త్వరలో నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించామన్నారు. అభివృద్ధి మరమ్మతు నిర్మాణ, డ్రైనేజీ మ్యాన్ హెూల్ పూడికతీత పనులు చేపట్టే అధికారులు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనుల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పర్యటనలో.... ఫలక్ నుమా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి, చార్మినార్ జోన్ ప్రాజెక్ట్స్ విభాగం ఎస్ఈ బీ. ఎల్. శ్రీనివాస్, డి ఈ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## వేతనాన్ని అందించిన శ్రీరంగం ఫౌండేషన్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నం. 2, వివేకానగర్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీనాకుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనం ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా అందుకు శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025%-%2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్నిఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెల వేతనాన్ని12 వేల రూపాయలు చొప్పున ముగ్గురు ఉపాధ్యాయులకు చెక్కుల రూపంలో మాదాపూర్ లోని కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కాలనీ మధ్య గల పార్కును పది రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం

### పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ అరికేపూడి గాంధీ తో కూకట్ పల్లి డివిజన్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కాలనీ మధ్య గల పార్కును ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీ ని, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ని త్వరితగతిన ప్రారంభం చేసే విధంగా చూడాలని, లేని పక్షంలో అక్కడ రోజు రోజుకు అసాంఘిక శక్తులు మితిమీరిపోతున్నారని కోరారు. అదే విధంగా ఆ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం మరింత మెరుగు పరిచే విధంగా సహాయ సహకారాలు అందించగలరని కోరారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్ వెంటనే అధికారి ఈ ఈ గోవర్ధన్ ని వారం పది రోజుల్లో పార్కును ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని, ఓపెన్ జిమ్ కు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసేలా ఏర్పాటు చేయాలని అధికారికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమత నగర్ పార్కును

# అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 12 (నమస్తే ఉదయం) అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సమతా నగర్లోని పార్కును అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోనీ సమత నగర్ కాలనీ లో రూ. 68 లక్షల రూపాయలతో చిన్న పార్క్ సుందరికరణ, అభివృద్ధి నిర్మాణం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతుల మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# హైబ్రిడ్ వరి పరిశోధనలలో కొత్త దృక్పథం

బుద్వేల్, సెప్టెంబరు 12 (నమస్తే ఉదయం): కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం యూసీ డేవీస్ కు చెందిన ప్రొఫెసర్ వెంకటేశన్ సుందరేశన్ ఆధ్వర్యంలో పలువురు నిపుణుల బృందం శుక్రవారం రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) ను సందర్శించారు. ఐఐఆర్అర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం తో కలసి చర్చించారు. అనంతరం వెబ్ నార్ నిర్వహించారు. వెబ్ నార్ లో ప్రొఫెసర్ వెంకటేశన్ సుందరేశన్ మాట్లాడుతూ, హైబ్రిడ్ వరి లో సింథటిక్ అపో మిక్సిన్ ను సాధించడానికి మిమే విదానంలో పేయిర్ 1, రెక్ 8, ఓఎస్డ్ 1 జన్యు కణాలలో మ్యూటేషన్లు ప్రేరేపించడం, గుడ్డు కణంలో బీబీఎం1 జన్యువును పరీక్షించడం జరుగుతుందన్నారు. తమ ప్రయోగశాలలో చేసిన పరిశోధనలలో అలైంగిక పద్ధతి ద్వారా హైబ్రిడ్ మొక్కలు 84శాతం వరకు క్లోనల్ విత్తనాలను ఉత్పత్తి చేసాయన్నారు. ఇవి ఎనిమిది తరాల పాటు స్థిరంగా ఉన్నాయని. ఇది పరిమిత ప్రయోగాత్మకమైన ప్రయత్నాలలో నిరూపితమైం దన్నారు. మిమే మార్పుల ద్వారా సాధారణంగా 1ఎన్ గుడ్డు కణం. 2ఎన్ గుడ్డు కణంగా మారుతుందన్నారు. దీన్ని బీబీఎం1, డబ్ల్యు ఓ ఎక్స్ 9ఏ జన్యు కణాల సహాయంతో సూటిగా పిం డంగా మార్చవచ్చున్నారు. ఫలితంగా తల్లి దండ్రి మొక్కల లక్షణాలను యధాతదంగా కొనసాగిం చే క్లోనల్ విత్తనాలు ఏర్పడతాయన్నారు. అంటే రైతులు మళ్లీ మళ్లీ అదే హైబ్రిడ్ విత్తనాన్ని తదుపరి వంటకు వాడవచ్చున్నారు. కొత్త విత్తనాన్ని కొనాల్సిన అవసరం ఉండదన్నారు. డబ్ల్యు ఓ ఎక్స్ 9ఏ జన్యు కణాలు బీబీఎం1 జన్యు కణాలతో కలిపి గుడ్డు కణంలో వ్యక్తీకరించడం ద్వారా ఆ సామర్థ్యం మరింత పెరుగుతుందన్నారు. దాంతో క్లిష్టమైన సీఎంఎస్ లైన్, అర్ లైన్ విత్తన ఉత్పత్తి విధానం అవసరం లేకుండ పోతుందన్నారు. రైతులు తాము పండించిన అపోమిక్టిక్ హైబ్రిడ్ విత్తనాన్ని తదుపరి పంటకు కూడా సూటి రకాల విత్తనాన్ని వాడినట్లే వాడుకోవచ్చున్నారు. ఈ ఆవిష్కరణ వల్ల హైబ్రిడ్ విత్తన వ్యయం గణనీయంగా తగ్గి, రైతులకు, విత్తన ఉత్పత్తిదారులకు పెద్ద ఉపశమనం లభిస్తుందన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు కూడా వరి హైబ్రిడ్ విత్తనాలను సులభంగా కొనుగోలు చేసి ఉపయోగించుకోగలుగుతారన్నారు. ఈ వెబినార్ లో 85 మంది శాస్త్రవేత్తలు, విద్యార్థులు ప్రత్యక్షంగాను, 100 మంది ఆన్ లైన్ లో పాల్గొన్నారు.





రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ ను సందర్శించిన కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం ప్రతినిధులు



## పీజీ సెంటర్ గద్వాల అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12(నమస్తే ఉదయం) స్థానిక పీజీ సెంటర్ గద్వాల కంప్యూటర్స్ సైన్స్ విభాగము నందు పనిచేస్తున్న అధ్యాపకుడు కొంకల గట్టయ్యకు ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ నుండి పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్ ను ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రెస్ నోట్ ద్వారా అధికారిక ప్రకటన వెలువడింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో ఆచార్య బి. సుజాత ఆధ్వర్యంలో రియల్ టైమ్ మెషిన్ లెర్నింగ్ విశ్లేషణ మరియు పర్యవేక్షణ ద్వారా భారతీయ స్మార్ట్ నగరాలలో ప్రజా రవాణా మెరుగుపరచడం అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథం సమర్పించారు దానికి గాను డాక్టరేట్ వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంలో పీజీ సెంటర్ గద్వాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి, అధ్యాపకులు బందరుపల్లి అరవింద్, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా. గోపీనాథ్ రాథోడ్, వి.గణేష్, డా కె.మహేందర్, ఆంజనేయులు , లక్ష్మయ్య, ఎల్ నవీన్ గౌడ్, మహమ్మద్ రఫీ, రంగారెడ్డి , పి. శ్రీనివాసులు , అధ్యపకేతర బృందం , విద్యార్థులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీదే

### నేడు మాజీ మంత్రి కేటీఆర్ గద్వాల గర్జన సభను జయప్రదం చేద్దాం

### స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్

### గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12(నమస్తే ఉదయం) రాష్ట్రంలో భవిష్యత్ అంతా బీఆర్ఎస్‌దేనని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం కే.టీ.దొడ్డి మండల కేంద్రంతో పాటు పలుగ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్, నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం కొండాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి ని కలిసి,బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పార్టీ ఫిరాయించిన తర్వాత మొట్టమొదటిసారిగా మన గద్వాల నియోజకవర్గానికి శనివారం గద్వాలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో గద్వాల గర్జన సభకు గ్రామాలలో నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి,జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కేటీఆర్ సమక్షంలో పార్టీ లోకి చేరికలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,జి. రాఘవేంద్ర రెడ్డి,చక్రధర్ రావు,శ్రీనివాస్ గౌడ్,మోనేష్,భారత్ సింహరెడ్డి, మున్నూరు వీరా రెడ్డి, గాజుల కృష్ణారెడ్డి,ముని మౌర్య,నక్క రవి,గోవర్ధన్,గొనుపాడు రాము, పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్ ఎన్ సత్యనారాయణ చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, యువకులు

## మాజీ కౌన్సిలర్ ఎన్ సత్యనారాయణకు నివాళులు

బుద్వేల్, సెప్టెంబరు 12 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ మాజీ కౌన్సిలర్, నవ జ్యోతి యూత్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఎన్ సత్యనారాయణ 19వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాజేం ద్రనగర్ ఎన్ఐ ఆర్ డీ చౌరస్తాలో ఆయన కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎన్ రాధాకృష్ణ ఆద్వర్యంలో స్థానిక నాయకులతో కలసి నివాళులు అర్పించారు. ఎన్ సత్యనారాయణ సేవలను గుర్తు చేసుకున్నారు. మూన్ లైట్ సత్తన్నగా, సార్ గా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్రి లలిత్, ఎం ఎ నయీమ్. ఎం.యాదమ్మ యాదవ్, పి.ఉమా మహేశ్వరీ, ఎం.శ్రీకాంత్, రవి, స్థానిక నాయకులు జి.చిమన్ లాల్ ఉమర్, పచ్చ నర్సింగ్ రావు , ప్రత్యార నర్సింహ్మా, పంబాల రాజు, గొడుగు సంజీవ, గడ్డం శివలింగం, సమీర్, మాధవి, నిఖిల్ లు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయడం పై నిర్వహించిన కార్యక్రమం

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విధ్యాభోధన చేయాలి : ఎంఈఓ శంకర్ రాథోడ్

బుద్వేల్, సెప్టెంబరు 12 (నమస్తే ఉదయం) : విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో విద్యాభోధన ఏ విదంగా చేయాలి అనే అంశంపై శుక్రవారం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీచింగ్ లెర్నింగ్ మెటిరీయల్ మేళా ను నిర్వహించారు. రాజేంద్రనగర్ మ ండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ మేళాలలో రాజేంద్రనగర్ మం డలానికి చెందిన పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సులభమైన రీతిలో విద్యాభోధన ఏ విదంగా చేయాలో తెలియజేస్తు చార్ట్జీల ద్వారా. బొమ్మల ద్వారా చేసి చూపిం చారు. విద్యాబోధన అర్థమయ్యే రీతిలో బోధించిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాద్యాయులు డాక్టర్ ఎం.సుగుణారెడ్డి, శ్రీలత, బి. శ్రీను నాయక్, చంద్రశేఖర్ రెడ్డి , ఝాన్సీరాణి తో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## తెలంగాణ సాయుధ పోరాట కార్యక్రమాలు విజయవంతం చేయాలి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12(నమస్తే ఉదయం) భారత జాతీయ మహిళా సమైక్య రాజేంద్రనగర్ మండలం సిపిఐ కార్యాలయం ఏ ఆర్ దేవరాజ్ భవన్ లో జరిగిన సమావేశం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాల సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాజేంద్రనగర్ అధ్యక్షురాలు కె.మునీశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫై మీద హాజరై మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటం సెప్టెంబర్ 11 నుండి 17 వరకు అన్ని మండలాలలో నిర్వహించి 19 47లో స్వాతంత్రం వచ్చిన తర్వాత 1948 లో హైదరాబాద్ కి నిజమైన స్వాతంత్రం వచ్చింది 10 లక్షల ఎకరాల భూమిని పంపిన ఘన చరిత్ర 3 వేల,గ్రామాలను విముక్తి చేసిన సాయుధ పోరాట అమరవీరుల త్యాగ పలితాలు 4500 మంది అమరులై తెలంగాణ పోరాట అమరుల రక్తంతో తడిసిన నేల అనేకమంది వీరవనితలు ఆరుట్ల కమలాదేవి లాంటివాళ్ళు ఎంతోమంది ఈ పోరాటంలో భాగస్వాములయ్యారు వీరికి నిజమైన నివాళి వీళ్ళ త్యాగాలను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17 వరకు వాడవాడలా దీని గురించి సాయుధ పోరాటం గురించి ప్రచారం చేసి మన సంఘాలను బలోపేతం చేసుకునే విధంగా భవిష్యత్తు పోరాటాలు ఉండాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్యదర్శి కన్యగారి లక్ష్మి మాట్లాడుతూ... ప్రతి కార్యక్రమం లో మహిళలు ముందుంటున్నారు మహిళా సంఘం బలోపేతమే మా కృషి రాజేంద్రనగర్ జిల్లాలోని బలమైన మహిళా సమైక్య గా పిలిచి విద్యార్థుల బాధ్యత మాపై ఉంది దానికి కృషి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని భారత జాతీయ మహిళా సమాఖ్య భవిష్యత్తులో మండలంలో మంచి కార్యక్రమాలను చేపడుతుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బండారి.శాంతమ్మ, కె.జ్యోతి, పి.బుజ్జి, ఆర్.వెంకటమ్మ, జి.విజయ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై నిప్పులు చెరిగిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్,సెప్టెంబర్12(నమస్తే ఉదయం): బీ ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ కు లో చేరి నేడు అభివృద్ధి కోసమే తాను ముఖ్యమంత్రి ని కలిశానని పార్టీ మారలేదని, బీ ఆర్ ఎస్ లోనే ఉన్నానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అనడం సిగ్గు చేటని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు . శుక్రవారం ఆయన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పై మండి పడుతు ఓ ప్రకటన విడుదల చేశారు. చిల్లర రాజకీయాలకు ప్రకాష్ గౌడ్ పెట్టింది పేరు అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సిన తరుణంలో స్థానిక ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలకు తెరలేపారన్నారు. స్పీకర్ ఎమ్మెల్యేకు నోటీసులు ఇవ్వడంతో తాను బీ ఆర్ ఎస్ లోనే ఉన్నానని ఎమ్మెల్యే సమాధానం విస్తుగొల్పేలా ఉందన్నారు. కాంగ్రెస్ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యేపై శాసనసభాపతి చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యే తమ పదవికి రాజీనామా చేసి, తిరిగి ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని తోకల శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో ఎందుకు పాల్గొంటున్నారో చెప్పాలన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే అదే పార్టీలోకి మారడం ప్రకాష్ గౌడ్ కు పరిపాటిగా మారిందన్నారు. గతంలో టీడీపీ నుంచి బీఆర్ఎస్ లోకి,బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారుతూ తన ఆస్తులను కాపాడుకునే ప్రయత్నంచేస్తున్నారన్నారు అధికారం కోసమే పార్టీ మారుతున్నట్లు చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో రాసుకుపూసుకు తిరిగిన ఫోటోలు,వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకాలు,ప్రశంసలు ఇలా అన్ని చేస్తున్నారని మండిపడ్డారు.పార్టీ ఖండువా కప్పుకోకపోతే తిరిగి పోటీ చేయి అని సవాల్ విసిరారు.లేదంటే పార్టీ మారినట్లు ఒప్పుకోవాలన్నారు.ఇప్పటికీ నాలుగు సార్లు గెలిచానని చెప్పుకుంటున్న ప్రకాష్ గౌడ్ ఎంఐఎం పుణ్యామా అని గెలుస్తున్నావని చురకలు అంటించారు. నీతి లేని రాజకీయాలకు పునాది వేస్తున్నావని,రాజకీయాల్లో కొనసాగాలనుకుంటే రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తీసుకొని గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. కాంగ్రెస్‌లో చేరినట్లు చెప్పుకోలేని పరిస్థితి దాపరించిందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని,మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు.



## పదోన్నతి ద్వారా పోలీసులకు గుర్తింపుతో పాటు విధులపట్ల ఉత్సాహం

### జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

### కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన అధికారికి అభినందన

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12(నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల్ జిల్లాలో సాయుద దళ విభాగంలో విధులు నిర్వహిస్తూ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన టి. వెంకటేశ్వర్లు ను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపుతో పాటు, వీధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు.

## ఈ నెల 17 వరకు రాజేంద్రనగర్ మండలంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

బుద్వేల్, సెప్టెంబరు 12 (ప్రబాత ఉదయం) : సెప్టెంబరు 17వ తేదీ వరకు వాడవాడలా తెలం గాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ సైమిద అన్నారు. రాజేంద్రనగర్ మం డల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె మునీశ్వరీ అధ్యక్షతన శుక్రవారం బుద్వేల్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం (ఏఆర్ దేవరాజ్ భవన్ ) లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సెప్టెంబరు 11 నుంచి 17 వరకు రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానానికి 1948 లో స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. వామ పక్ష పార్టీల అధ్వర్యంలో దున్నివాడిదే భూమి అనే నినాదంతో 10లక్షల ఎకరాల భూములను పంపిణీ చేయడం తో పాటు మూడు వేల గ్రామాలను విముక్తి చేసిన తెలంగాణ సాయుధ పోరాటానికి దక్కుతుందన్నారు. ఈ పోరాటంలో 4,500 మంది అమరులైనారన్నారు. వీర వనిత ఆరుట్ల కమలాదేవీ లాంటి వాళ్లు ఎంతో మంది ఈ పోరాటంలో బాగస్వామ్యమైనారన్నారు. వారిని గుర్తు చేసుకుంటు సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళా సంఘాల బలోపేతానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాజేం ద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి లక్ష్మీ, బండారి శాంతమ్మ, కె.జ్యోతి, పి.బుజ్జి, ఆర్. వెంకటమ్మ. జి. విజయ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ ఫైమిద


Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733